



# జోర్దార్

JORDAR TELUGU DAILY PAPER

జాతీయ, సామాజిక, సాంస్కృతిక, తెలుగు దినపత్రిక

email: editpagejordar@gmail.com





సంపుటి :03 సంచిక:319 పేజీలు :04 ధర :03/- మంగళవారం 12 నవంబర్ 2024 www.epaperjordartelugudaily.com Teltel01974

# ముఖ్యమంత్రి ఆదేశాలను బేఖాతార్ చేస్తున్న స్పెషల్ ఆఫీసర్లు.

**ముఖ్యమంత్రి ఆశయానికి స్పెషల్ ఆఫీసర్లు గండి.**

**అడ్మిషన్లు ఫుల్ సౌకర్యాలు నిల్**

**ఏటీసీలను క్షేత్రస్థాయిలో సర్వే చేయాల్సి ఉండగా మొక్కుబడిగా సాగుతుంది.**

**నిద్రమత్తులో ఉన్నటువంటి స్పెషల్ ఆఫీసర్లు.**

(హైదరాబాద్ జోర్దార్ నిఘా విభాగం)








పాత చదువుకు స్వస్తి చెప్పి కొత్త చదువు చెప్పించాలని ముఖ్యమంత్రి ఆశయానికి స్పెషల్ ఆఫీసర్లు గండి పెడుతున్నారా.? అవును అనే సమాధానం వస్తుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనకు స్పెషలాఫీసర్లు తూట్లు పొడుస్తున్నారు. పాడుబడిన పాత చదువులకు స్వస్తి చెప్పి కొత్త కోర్సులకు అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపు తెలంగాణ రాష్ట్రంలోని 25 ఐటిఐ లో టాటా సంస్థ సహకారంతో కొత్త బోధనకు అవకాశం కల్పించారు.గత నాలుగు నెలలుగా రాష్ట్రస్థాయి ఐటి అధికారుల స్పెషలాఫీసర్ల నిర్లక్ష్యం వల్ల ఏటీసీలు నత్త నడకన సాగుతున్నాయి

ఈ నత్త నడక వల్ల రాష్ట్రంలోనే ఏటీసీ సెంటర్లో అడ్మిట్ అయిన విద్యార్థులు లబోదిబోమంటున్నారు.ఈ సంవత్సరము 25 ఏటీసీల్లో టాటా సంస్థ ద్వారా వినూత్న కోర్సులను ప్రవేశపెట్టారు. ఇప్పటికీ భవనాలు పూర్తి కాలేదు మాస్టర్లు లేరు పాత భవనాల్లోని చదువుకోవాల్సి వస్తుంది. ప్రతి ఏటీసీకి ఇద్దరు చొప్పున టాటా సంస్థ ఫ్యాకల్టీని ఇచ్చింది.ఆరు కోర్సులకు పరిమిషన్ ఇచ్చి ఇద్దరు ఫ్యాకల్టీ ఇవ్వడం వల్ల ప్రయోజనం ఉండటం లేదు.ఐటిఐ పరికరాలు గత రెండు నెలలుగా వర్క్ షాప్ లో డంపు చేసారు.వర్క్ షాప్ షెడ్లలో మూలుగుతున్నాయి విద్యాశాఖను స్వయంగా పర్యవేక్షిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశయాలకు అనుకూలంగా ఇండస్ట్రియల్ అధికారులు స్టేట్ లెవల్ స్పెషల్ ఆఫీసర్లు సహకరించడం లేదని అభిప్రాయం విద్యార్థుల్లో వ్యక్తం అవుతుంది.నాలుగు నెలల నుంచి చాలా ప్రాంతాల్లో బిల్డింగులు పూర్తి కాలేదు కాజీపేట,కాటారంలో వంటి ప్రదేశాల్లో బిల్డింగు స్టార్ట్ కాలేదు, ఎంతో ఉత్సాహంతో ఒక్కొక్క ఏటీసీలో 120 నుంచి180 మంది విద్యార్థులు అడ్మిషన్ పొందారు.బిల్డింగ్ నిర్మాణాలు పూర్తికాక గత నాలుగు నెలలుగా కోళ్ల షెడ్లలోనూ పాడుబడిన భవనాల్లోనూ కూర్చుంటున్నారు ఇండస్ట్రియల్ కమిషనర్ తదితరు ఉన్నతాధికారులు ఏటీసీ స్పెషలాఫీసర్ల మీద తగిన ఒత్తిడితీసుకురానందువల్ల ఏటీసీల నిర్మాణ పనులు నత్త నడకన సాగుతున్నట్లు తెలుస్తుంది.ఏటీసీ స్పెషల్ ఆఫీసర్లు ఆరుగురు ఉన్నప్పటికీ వారు రాష్ట్రంలోని అన్ని ఏటీసీలను తిరిగి క్షేత్ర సర్వే చేయాల్సి ఉండగా మొక్కుబడిగా మాత్రమే ఒకటి రెండు సార్లు తిరిగినట్టు తెలిసింది.హైదరాబాద్ వరంగల్ లాంటి ప్రాంతాల్లో ఉన్న అధికారులకు స్పెషల్ ఆఫీసర్ల బాధ్యత ఇవ్వడం వల్ల వారు ముఖ్యమంత్రి ఆదేశాలను చురుకుగా అమలు చేయడం లేదని తెలుస్తుంది.మొదటి సంవత్సరం 25 ఏటీసీలు విజయవంతం అవుతే విద్యార్థుల్లో ఆశలు ఆశయాలు చిగురింపజేసి కొత్త అడ్మిషన్లు పెరిగే అవకాశం ఉంది ప్రభుత్వ ఐటిల రూపురేఖలు మారే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికైనా నిద్రమత్తులో ఉన్నటువంటి స్పెషల్ ఆఫీసర్లను నిద్రలేపి 25 ఏటీసీలలో సకల సౌకర్యాలను వెంటనే కల్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు

# కుల గణన నా ? సమగ్ర సర్వే నా!

**ప్రభుత్వం చెప్పేదొకటి, చేసేదొకటి.**

**అసందర్భ ప్రశ్నలతో ఆగం చేస్తున్న సిబ్బంది.**

**ఇబ్బంది పడుతున్న ప్రజలు.**

బెల్లంపల్లి జోర్దార్ ప్రతినిధి:






ప్రభుత్వం నిర్వహిస్తున్న ఇంటింటి సర్వే, కుల గణన కోసమా ? సమగ్ర సర్వే కోసమా అంటూ సిబ్బందితోపాటు ఇబ్బంది పడుతున్న ప్రజలు.

ఎన్నో సంవత్సరాలుగా బీసీ సామాజిక వర్గాలు ఆయా కులాల గణన చేసి లెక్కలు తీయాలని, వాటి ప్రకారం ఆయా కులాలకు రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. కోర్టులకు సైతం వెళ్లగా కోర్టు ఆదేశానుసారం కుల గణన చేపట్టాలని అనంతరం ఎన్నికలు నిర్వహించాలని కోర్టు ప్రభుత్వాన్ని ఆదేశించగా కులగణన చేపట్టాల్సింది పోయి, 112 ప్రశ్నలతో పొంతనలేని ప్రశ్నలు అడుగుతూ, ప్రజలను సిబ్బంది ఇబ్బంది పెడుతున్నారని ప్రజలు వాపోతున్నారు.

సిబ్బంది అడుగుతున్న ప్రశ్నలకు సమాధానం చెప్తే రానున్న రోజుల్లో ఏం జరుగుతుందో, చెప్పకపోతే ఏం జరుగుతుందో, అంటూ ప్రజలు భయాందోళనకు గురవుతూ సిబ్బందికి సహకరించగా ముఖం చాటేస్తున్న సంఘటనలు దర్శనమిస్తున్నాయి.

ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వమే ఈ ఘనన దేనికోసం చేస్తున్నారో, కోర్టులు చెప్పిందేమిటి, ప్రభుత్వం చేసేది ఏమిటి, ముఖాముఖిగా తెలియజేసి కులగణన కోసమే సిబ్బందిని పంపించి కులగనన చేపట్టాలని పలువురు డిమాండ్ చేస్తూ, ఈ సర్వేను బహిష్కరిస్తున్నారు.


# మహిళా సంఘాలను నిలువునా ముంచుతున్న సి ఎ లు.

**దోపిడి అంతా పై అధికారుల అండదండలతోటే.?**

**కమిషన్ కొట్టు,రుణం పట్టు,**

**మహిళా సంఘాలలో సి.ఏ ల తీరు.**

(వరంగల్ ఉమ్మడి జిల్లా జోర్ధార్ ప్రతినిధి )




అవినీతి మహిళా గ్రూపులో కూడా వ్యాపించింది ప్రతి పనికి లంచం తీసుకుంటూ మహిళలను వేధిస్తున్నారు

గ్రామీణ మహిళా సంఘాలలో సిఏల ఆధిపత్యం తారాస్థాయికి చేరుతుంది. వారు చెప్పిందే వేదం,వారికి అనుకూలంగా నడవలేదా,వారు చేసే దోపిడీకి అడ్డుపడిన ఇక వారి సంఘానికి రుణాలు మంజూరు కానట్టే,బ్యాంక్ అధికారులు కూడా వారికే వత్తాసు పలుకుతున్నారని పలు సంఘాలు ఆరోపిస్తున్నాయి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు

గ్రామీణ మహిళలు అర్థికంగా అభివృద్ధి చెందడం ద్వారానే దేశ

పురోగతి సాధ్యమని గుర్తించి మహిళలకు సాధికారితకు పెద్ద పీటలు వేశారు. కొంతమంది మహిళా గ్రూపుగా ఏర్పడి ఒక సంఘంగా గుర్తింపుని ఇచ్చారు.అలా ఏర్పడిన మహిళా సంఘాలు గ్రామ సమాఖ్య సంఘాలుగా ముందుకు సాగుతున్నాయి.మహిళా సంఘాల తరపున వారు అభివృద్ధి చెందడానికి రుణాలను తీసుకున్న వారు సకాలంలో నివెల్లిస్తున్నందున బ్యాంకు అధికారులు సైతం వీరికే పలు రకాల రుణాలు ఇవ్వడానికి సుముకుత చూపుతున్నారు. ప్రభుత్వం కూడా మహిళలకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వడమే కాకుండా పొదుపు సంఘాలలో చేరుతున్న మహిళలు

పేదరికం నుంచి బయటపడేందుకు మార్గం సుగమం అవుతోంది.

అక్రమ మార్గాన్ని ఎంచుకున్న సీఏలు.

మహిళా సంఘాల సంబంధించిన గ్రూపులపైన ఆ గ్రామానికి చెందిన

సీవీలను ఏర్పాటు చేసి వారి ఆధ్వర్యంలో గ్రూపు బుక్కులు నిర్వహిస్తున్నారు. అందరి సమక్షంలో తీర్మానాలను రాసి సంఘాలు సజావుగా నడిపించాల్సిన బాధ్యత వారి పైన ఉంది. కానీ కొంతమంది నిర్వహికులు అక్రమ మార్గాన్ని ఎంచుకుంటున్నారు. హనుమకొండ జిల్లాలోని పరకాల పట్టణానికి కూత వేటు దూరంలో ఉన్న దామెర మండలంలో సిఏలు తమ చేతివాటం ప్రదర్శించారు. సుమారు కోటి రూపాయల వరకు దుర్వినియోగం జరిగినట్లుగా ప్రచారం సాగుతోంది. ఎక్కువ సంఖ్యలో నిరక్షరాశులు ఉండడంతో వారి అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని తప్పుడు లెక్కలతో మోసం చేస్తున్నట్లు అర్థమవుతుంది.కొంతమంది మహిళా సంఘాలకు బ్యాంకుల నుంచి కొంత రుణం తీసుకొని కిస్తీల రూపంలో ప్రతినెల చెల్లిస్తున్నారు. అయితే కొంతమంది కిస్తీలు పూర్తిగా కట్టినప్పటికీ మరింత అప్పు ఉందంటూ పుస్తకాల్లో అప్పు ఉందంటూ చూపించడంతో మహిళలు కంగు తింటున్నారు.

శ్రీనిధి రుణాల చెల్లింపులో అవకతవకలు..

ఓ పక్క పొదుపు చేస్తూనే తీసుకున్న రుణాలతో స్వయం ఉపాధికి అడుగులు వేస్తూ కుటుంబ ఆర్థిక అభివృద్ధిలో మహిళలు భాగస్వాములవుతున్నారు.

స్త్రీనిధి ద్వారా అందించే రుణాలతో స్వయం ఉపాది యూనిట్లను ఏర్పాటు చేస్తున్నారు.అయితే తీసుక రుణాల చెల్లింపులో గోల్మాల్ జరుగుతుందన్న విమర్శలు వినబడుతున్నాయి.ఒక లక్ష రూపాయల రుణం మంజూరు కావాలంటే కనీసం వెయ్యి నుంచి మూడు వేల వరకు వసూల్ సమాలు చేస్తున్నారంటున్నారు. మండలాధికారుల కనుసన్నాలోనే ఈ తతంగమంతా అరుగుతున్నా వారు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని పలువురు మహిళలు బహిరంగంగా బహిరంగ ఆరోపిస్తున్నారు. అయితే మహిళా గ్రూపుకి సంబంధించిన అవినీతి అక్రమాలను బయట పెడితే ఎక్కడ తమకు రుణం మంజూరు చేయకుండా ఆపుతారేమో అని భయంతో కక్కలేక మింగలేక

లోలోపల మదన పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చిన్న కూలి వసులు చేసుకునే నిరాక్షరాశులయిన మహిళలకు రుణాల మంజూరు కోసం కమిషన్ తీసుకోకుండా డబ్బులు అందిస్తే బాగుటుందని పలువురుతమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

పై అధికారులు చర్యలు తీసుకోవాలి.

ఇప్పటికైనా అక్రమ దోపిడీలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకొని మహిళ సంఘాలు నిర్వీర్యం కాకుండా చూడాల్సిన బాధ్యత పై అధికారులపై ఉందని మహిళలు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. మహిళా సంఘాల డబ్బులను దిగమింగున దుర్మార్గులపై ప్రభుత్వం కూడా కొరడా దులిపించాలి

# ఉద్యమకారుల ఫోరం నర్సంపేట డివిజన్ అధికార ప్రతినిధిగా..అడ్వకేట్ బొడ్డుపల్లి అజయ్

నర్సంపేట జోర్ధార్ ప్రతినిధి

నర్సంపేట ఉద్యమకారుల ఫోరం డివిజన్ అధికార ప్రతినిధిగా బొడ్డుపల్లి అజయ్ ని రాష్ట్ర అధ్యక్షులుగా

చీమ శ్రీనివాస్ నియమించడం జరిగినది.నెక్కొండ మండల కేంద్రానికి చెందిన బొడ్డుపల్లి కౌసల్య లచ్చులు రెండవ సంతానమైన బొడ్డుపల్లి అజయ్ ఒక సామాన్య కుటుంబంలో పుట్టి విద్యార్థి దశ నుండి అనేక సామాజిక కార్యక్రమాలలో చురుకైన పాత్ర పోషిస్తూ ఎం.కమ్,ఎంబీఏ, బీఈడీ,ఎల్.ఎల్.బి విద్యారతలు సాధించి మలిదశ తెలంగాణ ఉద్యమ పోరాటంలో నేను సైతం అంటు వరంగల్ యందు ఉన్న ఏవివి డిగ్రీ,పీజీ కళాశాలలో లెక్చరర్ గా పనిచేస్తున్న కాలేజీ లో జరిగిన 180 రోజులపాటు జరిగిన రిలే నిరాహార దీక్షలో చురుకైన పాత్ర పోషించి తెలంగాణ రాష్ట్రం సిద్ధించే వరకు ఒక గొంతుకై నినదించినాడు. నేడు నర్సంపేట గౌరవ న్యాయస్థానంలో న్యాయవాదిగా కొనసాగుతు,అనేక సామాజిక అంశాలపై చైతన్యం కల్పిస్తున్న,అజయ్ అధికారి ప్రతినిధిగా ఎన్నికైన సందర్భంగా మాట్లాడుతు ఉద్యమకారుల సంక్షేమం,ఉద్యమకారుల ఆత్మగౌరవం కోసం నిరంతరం రాష్ట్ర నాయకత్వం ఇచ్చే ఆదేశాల మేరకు పని చేస్తానని, నా ఎంపికకు కారణమైన రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల సాంబరావుకు , జిల్లా అధ్యక్షులు నందగిరి రజినీకాంత్ అడ్వకేట్



కు,డివిజన్ అధ్యక్షులు బొట్ల పవన్ అడ్వకేట్ కు,రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పోతు జ్యోతి రెడ్డి,రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# జమ్మికుంట శివాలయంలో కార్తీక భోజనాలు





(జమ్మికుంట జోర్దార్ విలేకరి)

కార్తీక మాసం రెండవ సోమవారం సందర్భంగా శివాలయంలో భక్తులు దేవుని దర్శించుకునే పూజలు నిర్వహించారు జమ్మికుంట పట్టణంలోని శ్రీ విశ్వేశ్వర స్వామి దేవాలయం బొమ్మల గుడిలో సోమవారం సందర్భంగా భక్తులతో కిక్కిరిసిపోయింది. తెల్లవారుజాము నుంచే వేలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు సాయంకాలం కార్తిక ఉసిరి భోజనాల సందర్భంగా వేలాది మంది భక్తులు ఉసిరి చెట్టు నీడలో ఉసిరి భోజనాలను చేశారు మొదటి కార్తీక సోమవారం దాతలుగా పచ్చు వీర లింగం బ్రదర్స్ వజ్రకల్ప కాటన్ వైభవ్ కాటన్ తదితరులు ఉచిత భోజనానికి



సహకరించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట అన్నపూర్ణ సేవా సమితి నిర్వాహకులు భక్తులకు సేవలు అందించారు

# విద్యార్థులు శ్రద్ధగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి.

(జోర్దార్ ప్రతినిధి జబ్బార్ ఖాన్ కమాన్ పూర్)

విద్యార్థులు శ్రద్ధగా చదివి మంచి మార్కులు తెచ్చుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించుకోవాలని ప్రముఖ ట్రైనర్లు మేజిక్ రాజా రమేష్ అబ్బ విద్యార్థులకు వివరించారు.

ఐ సి ఐ గోదావరిఖని స్కల్ప్టర్.... ప్రెసిడెంట్ ట్రైనర్ రమేష్ అబ్బా ఆధ్వర్యంలో పాలకుర్తి మండలం బసంత్ నగర్ జిల్లా పరిషత్ స్కూలు విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస శిక్షణ ట్రైనర్ మ్యాజిక్ రాజా ఇద్దరు కలిసి విద్యార్థులలో మానసిక నైపుణ్యం.. భవిష్యత్తులో చదువులో ఎలా ముందుకెళ్లాలి.. క్రమశిక్షణ.. అను




అంశాలపై శిక్షణ ఇవ్వడం జరిగింది... ప్రతి విద్యార్థి ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను శ్రద్ధగా విని విద్యపై పట్టు సాధించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎం గాయత్రీ దేవి. జితేందర్ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు... ప్రతి నెలకు ఒకసారి ఉచితంగా విద్యార్థులకు శిక్షణ ఇవ్వడానికి ఐ సి ఐ జీడికే స్కల్ప్టర్స్ సంస్థ ముందుం టుందని ఆ సంస్థ బాధ్యులు తెలిపారు.

# హజ్రత్ నాగుల్ మీరా దర్గా వారిఉర్సు 2024 మహోత్సవ వేడుకలు..

భద్రాద్రి జోర్దార్ ప్రతినిధి.

జిల్లాలోని రామవరం పట్టణంలో గల ఎస్సీబీ నగర్లో

నవంబర్ 14వ తేదీన మహా గందోత్సవం (సందల్) మరియు చాధర్ సమర్పణ మేషన్ కాలని నుండి ప్రారంభమగును. కుక్కల శ్రీనివాస్ , (దర్గా మాలిక్, లేటు) ఇంటీ నుండి సాయంత్రం 6.00 గంటలకు బాబా దర్గాను చేరుకుంటుంది. 15వ తేదీన బాబా జులూస్ పంజాబ్ గడ్డ శ్రీ మామిడి సురేష్ దంపతుల ఇంటి నుండి మధ్యాహ్నం 1.00 గంటకు బాబా నిషానీలు గుర్రాల రథం. ఒంటెలపై కోయ నృత్యాల తో మరియు ఫకీర్ల విన్యాసాలతో. బ్యాండ్ మేళాలతో ఊరేగింపుగా దర్గాకు చేరును.

15 వ తేదీన సాయంత్రం 6.00




గంటలకు బాబా గారికి పలామీ సాయంత్రం 7.00 గంటలకు పాలాభిషేకం సాయంత్రం గంటలకు మహా అగ్ని గుండ ప్రదర్శన ప్రసాదాలు సమర్పించనున్నారు.నవంబర్ 16వ తేదీన సా.6.30ని లకు మహాదీపారాధన జరుగునని దర్గా కమిటీ సభ్యులు,తెలియజేస్తున్నారు కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమన్ని విజయవంతం చేయాల్సిందిగా, దర్గా సభ్యులు తెలియజేస్తున్నారు..

సెల్: 9885722755 90639 92038

ఇట్లు: హజ్రత్ నాగుల్మరా దర్రా కమిటీ

# హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో ఓ సీనియర్ ఉద్యోగి ఇష్టారాజ్యం

**సీనియర్ ఉద్యోగి పై చర్యలు ఉండవని అతని ధీమా**

హనుమకొండ, జోర్ధార్ నిఘా ప్రతినిధి,

హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, ఆఫీసులో కాంట్రాక్ట్ ప్రతిపాదికన ఉద్యోగాల విషయంలో అర్హత గల వారిని పక్కన పెట్టడం పై నిరుద్యోగులు ఆవేదన చెందుతున్నారు, ఆ పోస్టులలో ముఖ్యంగా డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం కోఆర్డినేటర్, నియామకం లో ఎక్స్పీరియన్స్ లేకున్నా ప్రొవిజినల్ మెరిట్ లిస్టులో మేమో మార్కులు తక్కువ ఉండగా 76.6 శాతం, ఫైనల్ మెరిట్ లిస్టులో ఎక్కువ మార్కులుగా 80.7 శాతం ఉండడం ఉద్యోగం అప్లై చేసిన వారందరికి ఆశ్చర్యం కలుగుతుంది, 41 మార్కులు ఎలా కలుస్తాయి అనే విషయం ప్రశ్నార్థకం ? ఇక మిగతా పోస్టులు విషయంలో ఇలాగే జరిగి ఉంటుందని తీగ లాగితే డొంక కదులుతుంది అని నిరుద్యోగులు కోరుతున్నారు, ఈ నియామకం విషయంలో కొంతమంది చేతులు మారాయి అని కూడా ఆ శాఖలో మాటలు వినబడుతున్నాయి, అర్హత ఎక్స్పీరియన్స్ ఉన్నవారికి మాత్రం ఉద్యోగాలు దక్కలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, ఇప్పటికైనా ఇతర శాఖ తో ఎంక్వయిరీ చేయించి అర్హత ఉన్నవారికి ఉద్యోగాలు వచ్చేటట్లు చూడాలని ఫేక్ సర్టిఫికెట్లు సృష్టించి ఉద్యోగాలు ఇచ్చిన సీనియర్, మరియు సూపర్డెంట్, ఉద్యోగుల పై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను నిరుద్యోగులు కోరుతున్నారు లేనియెడల నిరుద్యోగ సంఘాలతో కలెక్టరేట్ ముట్టడిస్తామని ఉద్యోగం కోల్పోయిన వారు డిమాండ్ చేస్తున్నారు,



# అక్రమ నిర్మాణాల పై చర్యలు తీసుకోవాలి

**ఆర్ డి ఎం ఏ కు ఫిర్యాదు చేసిన ఎంసిపిఐయు నాయకుడు.**

బెల్లంపల్లి జోర్దార్ ప్రతినిధి:

బెల్లంపల్లి మున్సిపాలిటీ పరిధిలో నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాల పై చర్యలు తీసుకోవాలని ఆర్ డి ఎం ఏ ( రీజినల్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ )వరంగల్ అధికారికి సోమవారం ఫిర్యాదు పత్రం అందజేసిన ఎం సి పి ఐ యు పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన జోర్దార్ ప్రతినిధితో మాట్లాడుతూ,

గత కొన్ని నెలల నుండి బెల్లంపల్లి పట్టణంలో జరుగుతున్న అక్రమ నిర్మాణాల విషయమై మున్సిపల్ కార్యాలయంలో, ఆర్డిఓ, ఎమ్మార్వో కార్యాలయాల్లో అధికారులకు ఎన్నిసార్లు వినతి పత్రాలు ఇచ్చిన, ఫిర్యాదులు చేసినా, పట్టించుకోవడం లేదని, చివరి అస్త్రంగా వరంగల్ సిడి ఎంఏ కి వినతి




పత్రం ఇచ్చామని అన్నారు. బెల్లంపల్లి లో సర్వే నంబర్ 170 ప్రభుత్వ భూముల్లో సెల్లార్ నిర్మాణం, భారీ బిల్డింగ్ ల నిర్మాణం చేసుకోవడానికి వీలు లేదని, ఆర్టిఐ లో వివరణ ఇచ్చిన మున్సిపల్ అధికారులు, అది మర్చి పోయి డబ్బులకు కక్కుర్తి పడి పెద్ద, పెద్ద, భవనాలకు అనుమతి ఇస్తున్నారని, పేదవారు చిన్న షెడ్డు వేసుకుంటే కులకొట్టే అధికారులు, ఐదంతస్తుల భవనాలు నిర్మిస్తుంటే వాటిని కూల్చి వేయాల్సింది పోయి వారికి సహకరించటం ఎంతవరకు సమంజస మనీ ప్రశ్నించారు.

బెల్లంపల్లిలో వివిధ అంతస్తుల భవన నిర్మాణాలు చేసుకునేవారు వరంగల్ నుండి పర్మిషన్ తెచ్చుకున్నాం అనటం చాలా విడ్డురంగా ఉందని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అక్రమ కట్టడాలను అరికట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు

(నిర్మల్ జోర్దార్ ప్రతినిధి)

భారతరత్న, కేంద్ర తొలి విద్యాశాఖ మంత్రి అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలను జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఇతర జిల్లా అధికారులు మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. దేశానికి అందించిన సేవలను వక్తలు గుర్తు చేసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,దేశ విద్యా వ్యవస్థను తీర్చిదిద్దిన మహనీయుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ అని కొనియాడారు.11 ఏళ్లు విద్యాశాఖ మంత్రిగా ఆజాద్ ఎనలేని సేవలు అందించి,జాతీయ విద్యా విధానం అమలు చేశారన్నారు.రచయితగా, కవిగా,తత్వవేత్తగా, విద్యావేత్తగా,



రాజకీయవేత్తగా అనేక సేవలందించిన బహుముఖ ప్రజ్ఞాశాలి అబుల్ కలాం ఆజాద్ అని కీర్తించారు. ఆయన మైనార్టీ వర్గాల అభ్యున్నతికి చేసిన సేవలను సైతం ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.సేవలకు గుర్తింపుగా అబుల్ కలాం ఆజాద్ పుట్టిన రోజును పురస్కరించుకుని ప్రతీ సంవత్సరం నవంబర్ 11వ తేదీన ప్రభుత్వం జాతీయ విద్యాదినోత్సవం నిర్వహిస్తోందని అన్నారు.ప్రభుత్వ అభివృద్ధి,సంక్షేమ పథకాలను మైనార్టీలు సద్వినియోగం చేసుకొని అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మోహన్ సింగ్, సిపిఓ జీవరత్నం,జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రాంగోపాల్,మెప్మా పీడీ సుభాష్,మైనారిటీ సంఘాల నాయకులు, అధికారులు,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పౌష్టిక ఆహారానికి కేరాఫ్ అడ్రస్ అంగన్వాడి కేంద్రాలు



(వీణవంక జోర్దార్ విలేకరి)

వీణవంక మండలం రామకృష్ణాపూర్ గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో జతిన్ వర్మ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.అనంతరం వారు మాట్లాడుతూ పిల్లల ఎదుగుదలకు



మానసిక ఉల్లాహానికి పౌష్టికాహారాన్ని అందిస్తూ ఎప్పటికప్పుడు పిల్లల బాగోగులు గురించి ఉన్న నిలయమే అంగన్వాడి కేంద్రాలని అలాంటి అంగన్వాడి కేంద్రాలలో ఐదు సంవత్సరాల లోపు ఉన్న ప్రతి ఒక్క పిల్లవాణ్ణి అంగన్వాడి కేంద్రాలలో చేర్పించాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ జ్యోతి ఆయా సమ్మక్క పిల్లల తల్లులు పల్లవి, స్వర్ణలత మరియు పిల్లలు కృతికేష్ వర్మ, రియాన్స్, రితిక, తదితరులు పాల్గొన్నారు.

# హనుమకొండ ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి తనిఖీ

(జోర్దార్ ప్రతినిధి హనుమకొండ)



హనుమకొండ ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి లో ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ అధికారి ఆర్ వి కర్ణన్ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ప్రసూతి ఆసుపత్రిలోని స్కానింగ్ సెంటర్ ను సందర్శించి రోజుకు ఎన్ని టిఫా స్కానింగ్, గైనిక్ స్కాన్ లు చేస్తున్నది తెలుసుకొని వివరాలను టీ డయాగ్నస్టిక్ హబ్ పోర్టల్లో నమోదు చేయాలన్నారు. అనంతరం లేబర్ రూమ్, ఆపరేషన్ థియేటర్, ఫార్మసీ, ల్యాబ్, వార్డు, నవ జాత శిశువు సంరక్షణ కేంద్రం మిల్క్ బ్యాంకు, సెంటర్ లను సందర్శించిఆపరేషన్ థియేటర్ లేబర్ రూంలో ఉన్న వసతులను, పరికరాలను, గైనకాలజిస్టులు, అనస్తీషియా లు ఎంతమంది అందుబాటులో ఉన్నారని, ప్రతి రోజు ప్రసవాలు ఇతర ఆపరేషన్ లు ఎన్ని జరుగుతున్నాయో తెలుసుకున్నారు. కె షీట్ లను, ఇతర రికార్డులను పరిశీలించారు. వార్డు లను సందర్శించి పేషెంట్ లతో మాట్లాడి అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. మెడికల్ స్టోర్ లో అందుబాటులో ఉన్న మందుల వివరాలను తెలుసుకొని అందుబాటులో లేని మందుల వివరాల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రతి గర్భిణీ పిహెచ్సి నుండి జిఎంహెచ్ కు 3 వ, 4 వ చెక్అప్ పరీక్షలకు వచ్చేలా ఆశాలు, ఏఎన్ఎం లు చూడాలన్నారు. వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించాలనివిధుల్లో ఉన్న పీజీ విద్యార్థులు, శిక్షణలో ఉన్న నర్సింగ్, పారామెడికల్ విద్యార్థులతో మాట్లాడారు. ఆశాలు, ఏఎన్ఎం లతో సమావేశం నిర్వహించి ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగేలా చర్యలు తీసుకోవాలని డిఎంహెచ్ఓ కు సూచించారు. వైద్యులు, సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించి గైర్హాజరైన, సెలువులో ఉన్న వారి వివరాలను తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో హనుమకొండ డిఎంహెచ్ఓ డాక్టర్ ఏ అప్పయ్య, సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మి, పి ఓ డి టి టిడాక్టర్ కే. లలితాదేవి, ప్రొఫెసర్ రాజ్య లక్ష్మి, ఆర్ ఎం ఓడాక్టర్ అంబరీశ్, పి ఓ ఎం సి హెచ్ డాక్టర్ నాగ రాజు, జిల్లా మాస్ మీడియా అధికారి వి. అశోక్ రెడ్డి పాల్గొన్నారు.

# భార్యపై దాడి చేసిన భర్త అరెస్ట్

(జోర్దార్ ప్రతినిధి హసన్ పర్తి)

హసన్ పర్తి మండల కేంద్రంలోని పద్మశాలీ కాలనీకి చెందిన బిళ్ళ శాలిని పై ఆమె భర్త బిల్లారణధీర్ దాడి చేయగా హసన్ పర్తి సీఐ చేరాలుఅరెస్టు చేశారు వివరాలలోకి వెళితే పద్మశాలి కాలనీకి చెందిన శాలిని బిల్లా రణధీరుకు 19 సంవత్సరాల క్రితం వివాహం జరిగినది వీరికి ఒక కుమారుడు కూతురు కలదు గత ఐదు సంవత్సరముల నుండి బిల్లా రణధీర్ ఎలాంటి పనులు చేయకుండా మద్యానికి బానిసగా మారాడు అంతేకాకుండా నిత్యం భార్యను శారీరకంగా మానసికంగా హింసించేవాడు అంతే కాకుండా పెద్దమనుషులు చెప్పినా కూడా తన బుద్ధి మారకుండా ఆదివారం రోజున భార్యను తన పుట్టింటి నుండి డబ్బులు తీసుకురావాలని పంపించినాడు ఈ క్రమంలో భార్య రాకపోవడంతో తన దగ్గరకు వెళ్లి డబ్బులు తేకపోవడంతో తనపై దాడి చేస్తుండగా అడ్డుగా వచ్చిన అత్తమామలను తన వెంట తెచ్చుకున్న ఇనుపరాడుతో దాడి చేయగా వారికి దెబ్బలు తలగగా మా అమ్మానాన్న కొడతావని అడ్డువచ్చిన తన బావమరిది రాకేష్ పై దాడి చేయగా అతని చేయికి రాడు గుచ్చుకొని తీవ్ర రక్తస్రావం జరిగినది బిల్లా శాలిని సాయిరి రాకేష్ ఫిర్యాదు మేరకు అతనిని అరెస్టు చేయడం జరిగినదని తెలిపారు

# జమ్మికుంట పత్తి మిల్లులో అగ్ని ప్రమాదం


**సుమారు పది లక్షల ఆస్తి నష్టం.**

**సకాలంలో స్పందించిన ఫైర్ సిబ్బంది**

జమ్మికుంట జోర్దార్ ప్రతినిధి.

(నాగపురి రాజు గౌడ్)





జమ్మికుంట పట్టణంలోని వజ్రకల్ప కాటన్ ఇండస్ట్రీస్ లో అగ్ని ప్రమాదం జరిగినట్లు సమాచారం. ఫైర్ సిబ్బంది మిల్ యజమానులు తెలిపిన వివరాల ప్రకారం, సోమవారం కాటన్ జిన్నింగ్ నడుస్తున్న సమయంలో కొన్ని నిప్పు రవ్వలు అక్కడ ఉన్న కాటన్ పై పడటంతో సుమారు పది లక్షల రూపాయల పత్తి కి మంటలు అంటుకున్నాయని వెంటనే ఫైర్ సిబ్బందికి సమాచారం అందించడంతో సకాలంలో స్పందించిన ఫైర్ సిబ్బంది వెంటనే మంటలను ఆపి వేశారని మిల్లు యజమాన్యం తెలిపారు. ఈ అగ్ని ప్రమాదంలో 10 లక్షల రూపాయల ఆస్తి నష్టం జరిగినట్లు సకాలంలో మంటలు ఆర్పడం తో పెను ప్రమాదం తప్పిందని యాజమాన్యం తెలిపారు. ఈ విషయంపై స్థానిక ఫైర్ ఆఫీసర్ గోపాల్ రెడ్డి వివరణ కోరగా, వజ్రకల్ప ఇండస్ట్రీస్ లో మంటలు వస్తున్నాయని ఫోన్ రావడంతో సకాలంలో స్పందించి అక్కడకు చేరుకొని అప్పుడే మొదలవుతున్న మంటలను ఆర్పి వేసినట్టు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఫైర్ సిబ్బంది రాజా వెంకట్ రెడ్డి శ్రీధర్ టాబ్రీజ్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# అన్ని దానాలలో కన్నా గొప్పది నేత్రదానం

**నేత్రదానంతో రాసమల్ల రోజా చూపు సజీవం**

జమ్మికుంట జోర్దార్ ప్రతినిధి



అన్ని దానాలలో కన్నా నేత్రదానం గొప్పదని సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు అన్నారు.జమ్మికుంట పట్టణం చర్చికాలనీ నివాసి రాసమల్ల రోజా(31)గుండె పోటుతో ఈనెల 10 ఆదివారం రోజు మృతిచెందగా మిత్రుడు పబ్బు రవీందర్ సమాచారము మేరకు యోగ గురువు నరహరి,గర్రెపల్లి వెంకటేశ్వర్లు,
రావికంటి రాజు కౌన్సిలర్ నేత్రదానంపై వారి కుటుంబ సభ్యులకు అవగాహనకల్పించగా,కుటుంబసభ్యులు ఒప్పుకోవడంతో యోగా గురువు సదాశయ ఫౌండేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మచ్చగిరి నరహరి ఆధ్వర్యంలో,వరంగల్ ఎల్.వి.పి
టెక్నీషియన్ లక్ష్మణ్ సహకారంతో నేత్ర సేకరణ చేసి హైదరాబాద్
ఎల్.వి.పి ఐ బ్యాంక్ పంపడం జరిగిందని ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన
భర్త రాసమల్ల రవికుమర్,కుమారుడు కార్తికేయ,కూతురు నిహారిక,
సహకరించిన గర్రెపల్లి వెంకటేశ్వర్లు డీలర్,చిటికేసి శివానందయ్య, ముత్యాల జగదీశ్వర్ బంధుమిత్రులకు సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్,జాతీయ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి,జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి,ముఖ్య సలహాదారులు నూక రమేష్,గౌరవ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి,ప్రచార కార్యదర్శి వాసు కరీంనగర్ జిల్లా అధ్యక్షుడునరహరి లగిశెట్టి చంద్రమౌళి,బంధు మిత్రులు అభినందనలు ధన్యవాదాలు తెలిపారు.

# న్యాయవాది కొమిరెడ్డి జ్యోతక్కకు ఘనంగా నివాళులు.

మెట్పల్లి జోర్దార్ ప్రతినిధి




ఎమ్మెల్యేగా,న్యాయవాదిగా మెట్ పల్లి ప్రజలకు జ్యోతక్క చేసిన సేవలు మరవలేనివి ఉపాధ్యక్షులు ఎలుముల రాంబాబు అన్నారు.సోమవారం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దివంగత మాజీ ఎమ్మెల్యే,న్యాయవాది కొమిరెడ్డి జ్యోతక్క కు ఘనంగా నివాళులు అర్పించారు.ఆమె అకాల మరణం పట్ల న్యాయవాదులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసారు. అనంతరం సీనియర్,జూనియర్ సివిల్ కోర్టుల్లో విధులు బహిష్కరించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు మగ్గిడి వెంకటనర్సయ్య,వడ్డేపల్లి శ్రీనివాసన్, కుమారం శ్రీనివాస్,జిల్లా వెంకటేశ్వర్లు, దండవేణి యాదగిరి,గంద్ర ప్రవీణ్ రావు,చాప కిషోర్,భీమానాతి రఘు, బద్దం లక్ష్మారెడ్డి,పోలకొండ దయాకర్ వర్మ, మధుసూదన్ రెడ్డి,కట్టా నర్సాగౌడ్,సురభి అశోక్,వేముల సునీల్ కుమార్,తేలు ప్రతాప్,ఒజ్జెల శ్రీనివాస్,పసునూరి శ్రీనివాస్,ఒజ్జెల లక్ష్మణ్,మన్నె గంగాధర్, గుమ్మడి రాజేశ్వర్,ఉడుత ప్రశాంత్, చింతకుంట శంకర్,యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

# పత్తి వెంటనే కొనుగోలు చేసి పత్తి రైతులను ఆదుకోవాలి.

**రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ మాజీ డైరెక్టర్ నాడెం శాంతి కుమార్.**

నర్సంపేట జోర్దార్ ప్రతినిధి



రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తూ రైతులను ఆదుకుంటు న్నామని గొప్పలు చెబుతున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కనీసం పత్తి రైతుల సమస్య మీద ఒక అవగాహన లేకుండా గాలికి వదిలేసినారని రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ మాజీ డైరెక్టర్ నాడెం శాంతి కుమార్ అన్నారు.కాటన్ అసోసియేషన్ (సీసీఐ) నిర్ణయంతో రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని సీజన్ ప్రారంభంలో వర్షాభావం తర్వాత భారీవర్షాలతో పత్తిచేలుజాలు పట్టిపోయాయి
తెగుళ్లు,చీడపీడల బెడద కూడా ఈ సారి తీవ్రంగా ఉంది.ఫలితంగా దిగుబడి ఎకరానికి10,12క్వింటాళ్లకు బదులు.5,6 క్వింటాళ్లకు పడిపోయింది.ఒకపక్క పంట దిగుబడి తగ్గి ఎరువులు,పురుగు మందులు, వ్యవసాయ కూలీలు ఖర్చులు ఎక్కువైపోయి ఆర్థిక భారంతో ఆందోళన చెందుతున్న రైతన్నలు. పండించిన ఆ కాస్త పంట నైనా అమ్ముకొని పంట పెట్టుబడి కొరకు చేసిన అప్పులు కొంత మేరకైనా తీరుద్దామని అనుకుంటే సీసీఐ ఎల్ 1,2,3 నిబంధనలు పెట్టడం వలన సోమవారము నుండి తెలంగాణ
జిన్నింగ్ మిల్లర్ల సమ్మెతో పత్తి కొనుగోళ్లు నిలిచిపోవడంతో రైతు సోదరులు ఆందోళన చెందుతున్నారని .రైతులు రోడ్డు మీద పడే పరిస్థితి కల్పించిన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వాలు కనువిప్పు కలిగి వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవ తీసుకొని పత్తి కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించి పత్తిని కొనుగోలు చేయించి రైతు సోదరులను ఆదుకోవాలని ఒక రైతు బిడ్డగా విజ్ఞప్తి చేస్తున్నానని ఆయన అన్నారు.

# ఉపాధ్యాయులను,ప్రజానీకాన్ని తప్పుదోవ పట్టిస్తున్న డిఇఓ.

**యధావిధిగా ధర్నా ఉంటుందని,**

**హెచ్చరించిన ఉపాధ్యాయ సంఘాల నేతలు.**

**డిటిఎఫ్, టి పి టి ఎఫ్ కరీంనగర్ జిల్లా శాఖలు.**

(కరీంనగర్ జోర్దార్ ప్రతినిధి)

ఉపాధ్యాయ సంఘాలు ధర్నా నోటీసులో పేర్కొన్న చాలా డిమాండ్లు పరిష్కరించామని, ఆదివారం సెలవు రోజు అయినా తప్పుడు ప్రకటన విడుదల చేసిన డిఇఓ మేము పెట్టిన డిమాండ్లను కేవలం ఒకటి మాత్రమే పూర్తిగా, రెండు డిమాండ్లు పాక్షికంగా పరిష్కరించినట్లు తెలిసిందని అందుకు సంబంధించిన కాపీలు మాత్రం మాకు ఇవ్వలేదని, వాట్సాప్ మెసేజ్ ల ద్వారా మాత్రమే పంపారని, అది సరైన పద్ధతి కాదని డిటిఎఫ్, టి పి టి ఎఫ్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు సోమవారం డిఇఓ ప్రకటనను తీవ్రంగా ఖండించాయి.
ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘాల నాయకులు మాట్లాడుతూ, కరీంనగర్ జిల్లా శాఖలు సంయుక్తంగా టీచర్ల అక్రమ సస్పెన్షన్లు, విద్యాశాఖ అధికారి కార్యాలయంలో పెండింగ్ లో ఉన్న సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 13న కరీంనగర్ కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తామని లేక సంఖ్య: 03/ 2024 ద్వారా తేదీ: 05/ 11 /2024న ధర్నా నోటీసు ఇచ్చామని,
సాధారణంగా ధర్నా నోటీసు ఇచ్చిన వారిని నిబంధనల ప్రకారం రాతపూర్వకంగా చర్చలకు పిలిచి మాట్లాడి, మినిట్స్ నమోదు చేయాల్సి ఉంటుందని,దానికి భిన్నంగా ధర్నా నోటీస్ ఇచ్చిన అనంతరం గతంలోనే విచారణ పూర్తికాబడిన అంశాలపై తిరిగి షో-కాజ్ నోటీసులు పంపుతూ వేధింపులు,కక్ష సాధింపు చర్యలకు పాల్పడడం ఖచ్చితంగా డిఇఓ అధికార దుర్వినియోగం కిందకే వస్తుందని అన్నారు.
ఉపాధ్యాయుల డిమాండ్లకు సంబంధించి వారి కార్యాలయానికి ప్రతిపాదనలు ఎప్పుడు అందాయి, డిఇఓ ఎప్పుడు పరిష్కరించారనే విషయాలపై
జిల్లా విద్యాధికారి కార్యాలయంలో ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా సమక్షంలో బహిర్గతపరిస్తే నిరూపించడానికి మేం సిద్ధంగా ఉన్నా మనీ అన్నారు.
కే .పద్మ అనే ఉపాధ్యాయురాలు సీనియర్ /జూనియర్ సమస్య నెలల తరబడి పెండింగ్ లో ఉంచి ధర్నా నోటీస్ ఇచ్చిన అనంతరం తేదీ: 07 /11 /2024న వాట్సాప్ లో పంపారు, కానీ పాత తేదీ 30 .10. 2024 ఉత్తర్వులో పేర్కొంటూ సంతకం వద్ద తేదీ వేయలేదు . కావాలనే తప్పుడుగా పాత తేదీతో (సంతకంతో పాటు తేదీ లేకుండా )ఉత్తర్వులు ఇచ్చారని, పనిదినాలలో కార్యాలయంలో అందుబాటులో ఉండని డిఇఓ అదే ప్రెస్ నోట్ మాత్రం సెలవు దినమైన ఆదివారము 10 /11/ 2024 విడుదల చేయడం అతిశయోక్తిగా ఉందని అన్నారు.
చాలా డిమాండ్లు పరిష్కరించామని డిఇఓ విడుదల చేసిన పత్రికా ప్రకటన సత్యదూరమని, ఒక్క డిమాండ్ పూర్తిగా, రెండు డిమాండ్లు పాక్షికంగా పరిష్కరించబడి చాలా డిమాండ్లు పరిష్కారం కాకుండా అపరిష్కృతంగా ఉన్నాయని, అందుకే 13.11.2024 నాడు ధర్నా యథావిధిగా ఉంటుందని జిల్లాలోని ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని ధర్నా విజయవంతం చేయాలని టిపిటిఎఫ్, డిటిఎఫ్ జిల్లా నాయకులు ఆవాల నరహరి, తూముల తిరుపతి, పోరెడ్డి దామోదర్ రెడ్డి, ఆర్ చంద్రశేఖర్ లు కోరారు.

# గంగాధర పేరుతో మాయాజాలం??

**సహకరిస్తున్న ఎంజీఎం అధికారులు ఎవరు ??**

**లక్షల రూపాయలు గోల్మాల్??**

(హుజురాబాద్ జోర్దార్ నిఘా పడాల రమేష్)




ఉత్తర తెలంగాణకే తలమానికంగా ఉన్న ఎంజిఎం పెద్దాసుపత్రిలో గంగాధర మాయ నడుస్తోందని ఆరోపణలు వస్తున్నాయి%ౌ%ఈ ఆసుపత్రిలో డైట్ కాంట్రాక్టర్ గా చెలామణి అవుతూ తన హవాను కొనసాగిస్తున్నట్లు తెలుస్తుంది%ౌ%మళ్ళీ డైట్ కాంట్రాక్టులు సమీపిస్తున్న నేపథ్యంలో అసలు డైట్ కాంట్రాక్టుకు గంగాధర్ కు సంబంధం ఏంటని చర్చ సాగుతోంది%ౌ% అసలు డైట్ కాంట్రాక్టు తో గంగాధరకు సంబంధం లేకున్నా డైట్ కుసంబందించిన బిల్లులు అన్ని అతనెలా డ్రా చేస్తున్నాడనే విషయం ప్రశ్నగా మిగిలి పోతుందిఅంతేకాదు అసలు డైట్ కాంట్రాక్టు ఎవరి పేరుపై ఉందని జోర్దార్ నిఘా ప్రతినిధి ఆరా తీస్తే ఆసక్తికరమైన విషయాలు బయటకువచ్చాయి అసలు ఎంజిఎం లో డైట్ కాంట్రాక్టర్ ఎవరో తెలియని స్థితిలో ఎంజిఎం అధికారులు ఉన్నట్లు తెలియవచ్చింది
ఒక్క ఎంజిఎం డైట్ కాంట్రాక్టర్ అంటే ముగ్గురి పేర్లు వినిపిస్తున్నాయిఇదంతా బాగానే ఉన్నా అసలు డైట్ కాంట్రాక్టు తో సంబంధం లేని ఓ వ్యక్తి కాంట్రాక్టర్ గా చెలామణి అవుతూ నెలనెలా బిల్లులు డ్రా చేస్తున్నట్లు తెలుస్తోంది%ౌ%ఇదంతా తెలిసిన అధికారులు చూసి చూడనట్లు గమ్మున ఉంటున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి%ౌ%ఈ కాంట్రాక్టు ఆ వ్యక్తిదే ఐయితే అసలు రాహుల్ రాజ్,వై శ్రీనివాస్ ఎవరనే ప్రశ్నలు ఉత్పన్నం అవుతున్నాయి%ౌ%ఎంజిఎం లో ఇప్పుడున్న డైట్ కాంట్రాక్టర్ నిజమే ఐయితే అందుకు సంబంధించిన తప్పులతడక పత్రాలు ఎక్కడో తేడా కొట్టిందని ఇప్పుడు కాంట్రాక్టర్ గా చెలామణి అవుతున్న వ్యక్తి ఎవరి ప్రోత్సహంతోనో కాంట్రాక్టు దందా నడుపుతూ ఓ వ్యక్తి సినియార్టీని వాడుకుంటూ అందులో ఉన్న లొసుగులను ఆసరాగా చేసుకుని కొందరి అండదండలతో డైట్ కాంట్రాక్టర్ గా కొనసాగుతూ దండిగా సంపాదిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.. దీనికి తోడుగా అసలు ఎంజీఎం డైట్ కాంట్రాక్టర్ ఎవరికి కనిపించక పోవడం ఎన్నో అనుమానాలు కలిగిస్తుంది

# సంక్షోభంలో ప్రభుత్వ వసతి గృహాలు

**అగమ్య గోచరంగా ప్రభుత్వ హాస్టళ్ల పరిస్థితి**

**బిల్లులు రాక వార్డెన్ల నరకయాతన**

**స్కావెంజర్లు లేక ఇబ్బందులు**

**డైట్, కాస్మెటిక్ చార్జీలు చెల్లించని ప్రభుత్వం**

**అప్పులు తెచ్చి హాస్టళ్లు నిర్వహిస్తున్న వార్డెన్లు**

తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ వసతి గృహాల పరిస్థితి అత్యంత దయనీయంగా మారింది. ప్రభుత్వ వసతి గృహాల నిర్వహణ సంక్షోభంలో పడింది. ప్రభుత్వం నుండి బిల్లులు రాక వసతి గృహం సమస్యలు ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో వసతి గృహ సంక్షేమ అధికారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ వార్డెన్ ఉద్యోగం మాకొద్దు అంటూ అంటూ దినదిన గండంగా.. క్షణక్షణం.. భయం భయంగా కాలం వెళ్లదీస్తున్నారు. ప్రభుత్వ నుండి బిల్లులు రాక.. విద్యార్థులు పస్తులుంటే చూడలేక.. బయట వడ్డీలకు అప్పులు తెచ్చి ప్రభుత్వ వసతి గృహాలను నడిపించే పరిస్థితి వార్డెన్లకు దాపురించింది. ఆరు నెలలుగా ఎలాంటి బిల్లులు, కాస్మెటిక్ చార్జీలు, డైట్ చార్జీలు ప్రభుత్వం విద్యార్థులకు చెల్లించడం లేదని తెలుస్తోంది. రాష్ట్రంలో ఎస్సీ, బీసీ, మైనార్టీ, ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్ వార్డెన్లు ఉద్యోగం చేయడం అంటే గుండె మీద కుంపటి మాదిరిగా మారింది. ఆరు నెలలుగా ప్రభుత్వం హాస్టళ్లకు ఎలాంటి డబ్బులను విడుదల చేయకపోవడంతో వడ్డీకి అప్పులు తెచ్చి.. కొందరు భార్యా పిల్లల మీద నగలు కూడా తనఖా పెట్టి హాస్టళ్ళు నడిపిస్తున్నారు. ఇదిలా ఉంటే మరోవైపు మండల స్థాయి అధికారుల నుండి జిల్లా స్థాయి అధికారుల వరకు ఆకస్మిక తనిఖీల పేరుతో వార్డెన్లను మానసిక వేధింపులకు కూడా గురి చేస్తున్నట్టు తెలుస్తోంది. మార్చి 2024 నుండి రాష్ట్రంలో డైట్ బిల్లులు మంజూరు కాలేదు. విద్యార్థులకు చలికాలంలో వేసే స్వెటర్లు, మంకీ క్యాప్ లు, రగ్గులను కూడా ఇవ్వలేదని తెలుస్తోంది. కాలేజీ హాస్టల్ విద్యార్థులకు బ్యాగులు కూడా రాలేదని సమాచారం. అలాగే విద్యార్థులకు పుస్తకాలు, బుక్కులు, దుప్పట్లు, షూస్ కూడా ఇవ్వడం లేదని తెలుస్తోంది. మరోవైపు హాస్టల్లో స్కావెంజర్లు లేక ఇతర వర్కర్లతో ఈ పని చేయించలేక హాస్టల్ వార్డెన్లు ఇబ్బందులు పడుతున్నారు. స్కావెంజర్ డ్యూటీ ఎవరు చేయాలో ప్రభుత్వం ఇప్పటికి చెప్పలేదు. హాస్టళ్ళలో వైద్య సిబ్బందిని ప్రభుత్వం నియమించలేదు. తద్వారా విద్యార్థులు ఆరోగ్యపరమైన ఇబ్బందులకు ఎక్కడికి వెళ్లాలో తెలియని పరిస్థితి నెలకొంది. అవుట్సోర్సింగ్ ఉద్యోగుల జీతాలు ఇవ్వలేక వార్డెన్లు ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని హాస్టళ్ళు అద్దె భవనాల్లో హాస్టల్లో నడుస్తున్నాయి. అద్దెకు సంబంధించిన బిల్లులు రాకపోవడంతో భవనాల యజమానులను మేనేజ్ చేయలేక వారికి ఏం సమాధానం చెప్పాలో తెలియని పరిస్థితి నెలకొంది. హాస్టల్లో నిర్వహణ ఖర్చులను కూడా ప్రభుత్వం గత కొద్ది కాలంగా చెల్లించడం లేదని తెలుస్తోంది.

**గురుకులాలతో దెబ్బ**

ప్రభుత్వం ప్రతి నియోజకవర్గంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ గురుకులాలను ప్రారంభించింది. దీంతో చాలామంది విద్యార్థులు గురుకులాలకు వెళ్తున్నారు. ప్రభుత్వం గురుకులాలకు ఇచ్చిన ప్రాధాన్యత ప్రభుత్వ వసతి గృహాలకు ఇవ్వడం లేదు. ప్రభుత్వ వసతి గృహాల్లో ఉండే విద్యార్థులు వసతి గృహాల్లో ఉంటూ.. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటారు. అయితే గురుకులాల కారణంగా ప్రభుత్వ వసతి గృహాల్లో ఉండే విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గింది. అయినప్పటికీ.. వారికి సౌకర్యాలు కల్పించడంలో.. బిల్లులు చెల్లించడంలో ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి చూపుతోంది. వందలాది ప్రభుత్వ బీసీ ఎస్సీ ఎస్టీ వసతి గృహాలు ఉండగా.. వాటిలో కనీస సౌకర్యాలు కూడా లేవు. దీంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొన్నిచోట్ల హాస్టల్ భవనాలకు మరమ్మతులు చేయాల్సి ఉంది. వీటిని కూడా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. హాస్టల్లో దోమలు పందులతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. హాస్టళ్లలో పరిస్థితిలో అత్యంత దయనీయంగా ఉంటున్నాయి. విద్యార్థులకు ప్రశాంతంగా చదువుకోలేని పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి హాస్టల్లలో పరిస్థితులను మెరుగుపరచడంతో పాటు.. పెండింగ్లో ఉన్న బకాయిలను విడుదల చేయాల్సి ఉంది. అలాగే హాస్టల్ భవనాల నిర్వహణ గురించి, మౌలిక సదుపాయాల గురించి పట్టించుకోని విద్యార్థులకు, వార్డెన్లకు ఇబ్బందులు ఎదురు కాకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.,

**రావుల రాజేశం**

**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెలంగాణ**

**సామాజిక రచయితల సంఘం**

**హైదరాబాద్ 77801 85674**

# శీర్షిక: ఆలోచనావలయాలు

**అపురూపంగా పెరిగిన ఆడపిల్ల**
**మదిలో కోటి ఆశలు**
**మనసైన రాకుమారుడు తనను వరిస్తాడని**
**ఎంతగానో ఎదురుచూపులు**
**పెద్దల నడుమ పెళ్ళిచూపులు**
**అడిగిన కట్నం ఇవ్వాలని**
**బేరసారాలుజి**
**ఆడపిల్లగా పుట్టడం పాపమా**
**నేరమా? ఘోరమా?**
**సంతలో పశువులా ఈ బేరాలేమిటి?**
**గొంతెత్తి అరవాలని ఉన్నా**
**నోరు అదుపులో పెట్టుకోమని**
**ముందుగానే హెచ్చరికలు**
**ఏమిటో ఈ చాదస్తం**
**అనుకున్నా నా పెళ్ళిచూపులప్పుడు**
**కానీ నేడు నేను చేస్తున్నదేమిటి**
**ప్రశ్నించుకున్నా నన్ను నేను తిట్టుకుంటూ**
**నా కూతురు పెళ్ళిచూపులు**
**కట్నాలు బేరసారాలు**
**పెళ్లిపెద్దలు నోరెత్తనివ్వని వైనం**
**సంబంధం పోతుందన్న భయం**
**ఏదేమైనా పెళ్లి ఖాయం**
**కావాలని**
**దేవుడికి మొక్కులు ముడుపులు**
**ఉన్నత చదువులు చదివినా**
**ఉద్యోగాలు చేస్తున్నా**
**మారని ఆడవారి స్థితిగతులు వంటింటి బాధ్యతతో**
**అదనంగా చేరిన ఉద్యోగ బాధ్యతలు**
**ఆర్థిక స్వేచ్ఛ అని దానికి మరో**
**అందమైన పేరు**
**ఇంటాబయటా ఒత్తిడులు**
**ఊపిరాడని సమస్యలు**
**ఎన్నినాళ్ళిలా సమాధానం**
**దొరకని ప్రశ్నలు**
**ఆమె మెదడులోఎడతెగని ఆలోచనావలయాలు**



**సిరిపురం వాణిశ్రీ**
**కరీంనగర్**

# ఎంఇఓ కార్యాలయానికి 30 కుర్చీలు అందజేత



(జోర్దార్ ప్రతినిధి జబ్బార్ ఖాన్ కమాన్ పూర్)

– పాలకుర్తి మండల విద్యావనరుల కేంద్రం (ఎంఇఓ) కార్యాలయానికి బసంత్ నగర్ పాఠశాల పూర్వ విద్యార్థులు సోమవారం 30 కుర్చీలు అందజేశారు. ఇటీవల పాఠశాలలో 1984 94 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం సందర్భంగా ఏమి ఓ. విమల అభ్యర్థలన మేరకు పూర్వ విద్యార్థులు తాటిపాముల రమేష్ కందారపుశంకర్ వీరబ్రహ్మాన్నలు 30 కుర్చీలు అందజేశారు. మండల విద్యా వనరుల కార్యాలయానికి కుర్చీలు అందజేసిన పూర్వ విద్యార్థులకు ఎంఇఓ విమల కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎంఇక, విమల, పూర్వ విద్యార్థులు తాటిపాముల రమేష్, కుందారపుశంకర్, దాడి మహేష్, రాంచందర్, గణేష్, రెంట శ్రీనివాస్, మల్లయ్య, రవి, మేజిషియన్ మేజిక్ రాజా తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో నవంబర్ 15 వరకు డిగ్రీ అడ్మిషన్ లు

(హుజురాబాదు జోర్డర్ ప్రతినిధి:)

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల హుజరాబాదులోగల సార్వత్రిక విశ్వవిద్యాలయం డా. బి.ఆర్. అంబేద్కర్ దూర విద్యలో బి.ఏ. బి.కాం. బియస్సీ కోర్సులలో అడ్మిషన్ పొందడానికి ఈ నెల 15 వ తేది వరకు అవకాశం ఉందని కళాశాల ప్రిన్సిపాల్ డా. పి.ఇందిరా దేవి స్టడీ సెంటర్ కో- ఆర్డినేటర్ డా. కొత్తిరెడ్డి మల్లారెడ్డి తెలియజేసారు. ఉత్సాహం గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే ద్వితీయ మరియు తృతీయ సంవత్సరం చదువుతున్న అభ్యర్థులు ట్యూషన్ ఫీజు చెల్లించాలని తెలిపారు ప్రవేశాలకు సంబంధించిన పూర్తి సమాచారం కోసం కళాశాలలో గల అంబేద్కర్ స్టడీ సెంటర్లో సంప్రదించాలని కోరారు.

# ఎంపీ వంశీని కలిసిన గ్రంథాలయ చైర్మన్ అన్నయ్య



(జోర్దార్ ప్రతినిధి జబ్బార్ ఖాన్ కమాన్ పూర్)

.పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణను సోమవారం హైదరాబాదు లో పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్ మర్యాద పూర్వకంగా కలిశారు. తన ఎన్నికకు సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సమస్యలపై అన్నయ్య గౌడ్ ఎంపీ కి వివరించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సజ్జద్ , సుల్తానాబాద్ మార్కెట్ డైరెక్టర్ కందుల పోశాలు తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# పత్తి రైతును నిలువునా ముంచుతున్నా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు.

**సీసీఐ కావాలనే రైతుల నుండి పత్తి కొనుగోలు చేయడం లేదు.**

**బిఆర్ఎస్ పార్టీ రైతులకు భరోసా అండగా ఉంటుంది.**

**నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి**



నర్సంపేట జోర్దార్ ప్రతినిధి

అధికార పార్టీ ఎమ్మెల్యేలు కొనుగోలు కేంద్రాల వద్ద ఫోటోలకు ఫోజులిస్తున్నారు తప్ప ధరల మీద సమీక్ష చేయడం లేదని పత్తి రైతులను పట్టించుకోవడం లేదని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు, నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ
వ్యవసాయ అధికారులు ప్రజాప్రతినిధులు మొద్దు నిద్రలో ఉన్నారని రైతుల ఆవేదనను అర్థం చేసుకోవడం ధ్వజమెత్తారు.
రాష్ట్ర ప్రభుత్వం పత్తికి మద్దతు ధర 7521 తో పాటు 475 బోనస్ చెల్లించాలని,పత్తి ధర క్వింట 7996 రూపాయలతో వెంటనే రైతు నుండి పత్తిని కొనుగోలు చేపట్టాలని అన్నారు.
54 లక్షల పై చిలుకు ఎకరాలలోపత్తి సాగుచేస్తున్నారు ఆగస్టు,సెప్టెంబర్, అక్టోబర్ నెలలో దాదాపు 50 శాతం పత్తి పంట తీసివేస్తున్నారు.
వ్యవసాయ శాఖ లెక్కల ప్రకారం 70 శాతం నష్టం జరిగిందన్నారు. ప్రకృతి వైపరీత్యాల చట్టం,పత్తి రైతులకు వర్తిస్తుందని బిఆర్ఎస్ పార్టీ తరుపున గతంలోని ప్రకటన చేసినాం స్వయంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావుకు లేఖ కూడా గతంలో విడుదల చేయడం జరిగిందని,కానీ అధికార పార్టీ ఎమ్మెల్యే కానీ,జిల్లా మంత్రులు కానీ, ముఖ్యమంత్రి కానీ, ఎక్కడ కూడా పత్తి రైతుల సమస్య మీద సమీక్ష సమావేశం నిర్వహించకపోవడం దుర్మార్గమని,వ్యవసాయ శాఖ అంచనా ప్రకారం 8 నుండి 9 క్వింటలా దిగుబడి రావాలే కానీ 3 క్వింటాలు దాటడం లేదని సిసిఐ అనుసరిస్తున్న వైఖరికి నిరసనగా రాష్ట్రంలో పత్తి కొనుగోలు చేయము అని రాష్ట్ర కాటాన్ మిల్లర్లు ట్రేడ్ యూనియన్ వాళ్లు చెప్పడం రాష్ట్ర ప్రభుత్వానికి సిగ్గుచేటన్నరు. పండించిన రైతు వద్ద నుండి సిసిఐ పత్తి కొనుగోలు చేయకపోవడం రైతులను తీవ్ర ఇబ్బంది పెట్టడమే.పత్తి రైతుకు సరైన దిగుబడి రాక పండిన పంటను సీసీఐ అనేక నిబంధనలను విధించి కొనుగోలుచేయడం లేదు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల విధానాల వలన రైతులు తీవ్ర మానసిక వేదనను అనుభవిస్తున్నారు.సీసీఐ కొనుగోలు కేంద్రాలలో పత్తి పంట కొనుగోలు చేయక పోవడం వలన ప్రైవేటు వ్యాపారస్తులు,దళారులు తక్కువ ధరకు 5 వేల నుండి 6 వేలకు కొంటున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులుపండించిన అన్ని పంటలకు బోనస్ చెల్లిస్తానని చెప్పి ఈరోజు పత్తి పంటకు బోనస్ ఎగవేయడం జరిగింది, రైతులకు రైతు భరోసా ఇవ్వలేదు,రుణమాఫీని పూర్తిగా చేయలేదు,రైతు పండించిన పంటలకు బోనస్ ఇవ్వలేదు కౌలు రైతుకు రైతు భరోసా ఇవ్వలేదు రైతు కూలీలకు సంవత్సరానికి 12000 ఇవ్వలేదు.
రైతులకు ఇచ్చిన ఏ ఒక్క హామీ కుడా నెరవేర్చకుండా రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం భవిష్యత్తు లో రైతు ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తాము రైతులకు అండగా బిఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తుందని రైతులకు భరోసా ఇచ్చారు.

# దేవాలయ నూతన కమిటీకి అభినందనలు తెలిపిన గోగుల రాణా ప్రతాప్ రెడ్డి.

నర్సంపేట జోరుదార్ ప్రతినిధి



శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయ కమిటీ నూతన అధ్యక్షునిగా ఎన్నికైన సైప సురేష్, ప్రధాన కార్యదర్శిగా చింతల కమలాకర్ రెడ్డిని శాలువ కప్పి సన్మానించిన అభినందనలు తెలిపిన భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఈ కార్యక్రమంలో బాదం రంజిత్, గండు నవీన్, పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచంద్ర రెడ్డి,భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకులు,నియోజకవ్గ స్థాయి నాయకులు,పట్టణ నాయకులు,సీనియర్ నాయకులు, యువ మోర్చ నాయకులు, తదితరులకు పాల్గొన్నారు.

# మొగుళ్ళపల్లి ఉన్నత పాఠశాలలో ఎన్ సి సి విద్యార్థుల ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్.

**ప్రధానోపాధ్యాయులు విజయ్ పాల్ రెడ్డి.**




(మొగుళ్లపల్లి జోర్డార్ ప్రతినిధి)

మొగుళ్లపల్లి ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు విజయపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్సిసి విద్యార్థులు స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు.
ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు విజయపాల్ రెడ్డి మాట్లాడుతూ, ఎన్సిసి అధికారి రాజయ్య ఆధ్వర్యంలో పాఠశాలలో మన పాఠశాల- మన స్వచ్ఛత, అనే నినాదంతో కార్యక్రమాన్ని నిర్వహించామని అన్నారు.
మనము పరిశుభ్రంగా ఉన్నంత మాత్రాన సరిపోదని, మనం నివసించే పరిసరాలు కూడా పరిశుభ్రంగా ఉండాలని, స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని చేపట్టడం చాలా సంతోషంగా ఉందని,పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత మీది, మాది, మన అందరిదని అన్నారు.
ఇలాంటి కార్యక్రమాల్లో ఎన్సిసి విద్యార్థులు ముందుండాలని అభినం దించారు.
ఇదే విధంగా పాఠశాలలో జరిగే ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ఆదర్శ పాఠశాలగా నిలవాలని కోరారు.
ఈ కార్యక్రమంలో ,టి. వెంకన్న, అనిల్ కుమార్, సురేందర్, ప్రవీణ్, కుమారస్వామి, రాజు, కళ్యాణి, లలిత, పద్మ, విజయ భాస్కర్, చందర్ ,స్పందన ఎన్సిసి విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

# సీతంపేట, నాగంపేట గ్రామాల్లో విద్యుత్ అధికారుల పొలం బాట కార్యక్రమం.

(జోర్దార్ ఇల్లంతకుంట ప్రతినిధి)



ఇల్లంతకుంట మండలం సీతంపేట, నాగంపేట, గ్రామాల్లో విద్యుత్ శాఖ అధికారులు సోమవారం పొలం బాట కార్యక్రమాన్ని నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు మాట్లాడుతూ, రైతులకు కెపాసిటర్ల వాడకం, ప్రమాదాలు జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు, మరియు ప్రమాదాల నివారణకు విద్యుత్ సంస్థ తీసుకుంటున్న ముందస్తు చర్యలను,ఆటోమేటిక్ స్టార్టర్లను వాడకూడదని వివరించారు.
ఈ కార్యక్రమంలో డి ఇ టెక్నికల్ విజయేంద్ర రెడ్డి, జమ్మికుంట ఏడి ఈ రాజేందర్, తనుగుల మరియు ఇల్లందకుంట సెక్షన్ల ఏఈ సారయ్య, విద్యుత్తు శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.